మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 276
పేజీలు : 3

మంగళవారం-05 మే, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## మే 10న రాష్ట్రానికి ప్రధాని రాక


### రూ.8 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టనున్న మోదీ

**టీ మీడియా, మే 4, హైదరాబాద్ బ్యూరో :**



ప్రధాని నరేంద్ర మోదీ మే 10న రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో కాషాయ దళాల్లో ఉత్సాహం పెరిగింది. ఇందుకు బీజేపీ భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రూ.8 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో బీబీనగర్ ఎయిమ్స్ నూతన విభాగాలు, ఎంఎంటీఎస్? ఫేజ్-2 పనుల ప్రారంభోత్సవం వంటివి ప్రధానమైనవిగా ఉన్నట్లు సమాచారం. జీహెచ్?ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనా గ్రహ సభ పేరుతో భారీ బహిరంగ సభను బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్వహిస్తోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనతో రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కనున్నాయి. జీహెచ్?ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా కాషాయ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. రాబోయే జీహెచ్?ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని తెలుస్తోంది. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభ ద్వారా హైదరాబాద్ ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు.

# తమిళనాడులో విజయ్ 'విజిల్' ప్రభంజనం





## ఒంటరి పోరుతో 100కుపైగా సీట్లు కైవసం

## తొలి ప్రయత్నంలోనే సీఎం అయ్యే ఛాన్స్

**టి మీడియా, మే4, చెన్నై :**

ఎన్‌టీఆర్, ఎంజీఆర్ తరహాలో స్టార్ హీరో విజయ్ సైతం తొలి ఎన్నికల్లోనే సూపర్ హిట్ అయ్యారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ విజిల్ గుర్తు ప్రభంజనం సృష్టించింది. విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ సింగిల్‌గానే 100కుపైగా అసెంబ్లీ సీట్లలో ఆధిక్యంలో ఉంది. దీంతో కాబోయే తమిళనాడు సీఎం హీరో విజయే అని స్పష్టమైంది. అయితే దక్షిణాదిన గత కొన్ని దశాబ్దాల్లో సినీరంగానికి చెందిన ఎంతోమంది స్టార్‌లు రాజకీయాల్లోకి వచ్చారు. అందులో సక్సెస్ రేటు చాలా తక్కువే. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తర్వాత ఆ స్థాయిలో విజయం సాధించిన సినీతార దళపతి విజయ్ మాత్రమే కాడవం గమనార్హం. ఎన్టీఆర్ తర్వాత విజయ్ కాంత్, మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలు రాజకీయాల్లో వచ్చినా ఈ స్థాయిలో విజయం సాధించలేకపోయారు. ఈసందర్భంగా రాజకీయ అరంగేట్రంలోనే సీఎంలుగా అయిన ఎన్‌టీఆర్, ఎంజీఆర్‌ల ప్రస్థానంతో హీరో విజయ్ తాజా విజయాన్ని పోల్చి చూద్దాం.

**తక్కువ సమయంలో అద్భుత ఫలితం**

హీరో విజయ్ చాలా తక్కువ టైంలోనే రాజకీయాల్లో అద్భుత ఫలితాన్ని సాధించారు. ఆయన 2024 ఫిబ్రవరి 2నే తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని ప్రకటించారు. 2024 ఆగస్టు 22న పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. 2024 అక్టోబర్ 27న టీవీకే సిద్ధాంతాలను విజయ్ ప్రకటించారు. ఈ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం 2026 జనవరి 22న అధికారికంగా 'విజిల్' గుర్తును కేటాయించింది. అంటే టీవీకే పార్టీకి గుర్తును మూడు నెలల క్రితమే కేటాయించారు. అయినప్పటికీ అతిస్వల్ప వ్యవధిలోనే అత్యంత వేగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు తన పార్టీ గుర్తును, అజెండాను చేరవేయడంలో విజయ్ సక్సెస్ అయ్యారు. ఏ కూటమితోనూ పొత్తు పెట్టుకోకుండా మొత్తం 234 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మార్చి 18నే ఆయన ప్రకటించారు.

**వ్యూహంలో ఎంజీఆర్ బాట**

వాస్తవానికి డీఎంకే పార్టీని సీఎన్ అన్నాదురై 1949 సెప్టెంబర్ 17న స్థాపించారు. ఆయన 1969 ఫిబ్రవరి 3న మరణించిన అనంతరం కరుణానిధి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయానికి ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) డీఎంకేలోనే ఉన్నారు. ఆయనకు పార్టీలో మంచి పాపులారిటీ ఉండేది. అన్నాదురై మరణం అనంతరం రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీఎంకే పార్టీని నడిపే విషయంలో కరుణానిధి, ఎంజీఆర్ మధ్య విభేదాలు వచ్చాయి. 1971లో కరుణానిధి మంత్రి వర్గంలోనూ ఎంజీఆర్‌కు చోటు దక్కలేదు. దీంతో డీఎంకేలోనే ఉంటూ, కరుణానిధి సర్కారుకు వ్యతిరేకంగా ఎంజీఆర్ మాట్లాడటం మొదలుపెట్టారు. 1972లో డీఎంకే కోశాధికారిగా ఉన్న సమయంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. డీఎంకే మంత్రుల వ్యక్తిగత ఆస్తుల లెక్కలను విడుదల చేయాలని ఎంజీఆర్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 1972 అక్టోబరు 10న ఎంజీఆర్‌ను డీఎంకే నుంచి బహిష్కరించారు. తనను పార్టీ నుంచి పంపేసిన వారం రోజుల్లోనే 1972 అక్టోబర్ 17న అన్నాడీఎంకే పార్టీని ఎంజీఆర్ ప్రకటించారు. అన్నాదురై ఆశయాల సాధన కోసం పనిచేసే అసలైన పార్టీ అన్నాడీఎంకేనే అంటూ ప్రజలకు చేరువయ్యారు. కట్ చేస్తే, 1977 తమిళనాడు ఎన్నికల్లో ఎంజీఆర్ నాయకత్వంలోని అన్నా డీఎంకే కూటమి 144 సీట్లతో నిర్ణయాత్మక విజయాన్ని అందుకుంది. హీరో విజయ్ సైతం ఇలాంటి వ్యూహాన్నే క్షేత్రస్థాయిలో అమలు చేశారు. డీఎంకే, అన్నా డీఎంకేలకు ప్రత్యామ్నాయంగా టీవీకే పార్టీ నిలుస్తుందని విజయ్ చేసిన ప్రకటనలు నిజమయ్యాయి. ఈ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం.

**పొత్తుల్లో ఎన్‌టీఆర్, ఎంజీఆర్‌లకు పూర్తి భిన్నం**

నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) తన మొదటి ఎన్నికల్లో(1983) మేనకా గాంధీ నేతృత్వంలోని సంజయ్ విచార్ మంచ్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 294 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 289 చోట్ల పోటీ చేయగా, పొత్తులో భాగంగా 5 స్థానాలను సంజయ్ విచార్ మంచ్‌కు వదిలిపెట్టారు. ఆ ఎన్నికల్లో టీడీపీ 202 స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. ఇక ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) తన మొదటి ఎన్నికల్లో (1977) సీపీఎం, ఫార్వర్డ్ బ్లాక్ వంటి చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకొని పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఎంజీఆర్‌కు చెందిన అన్నా డీఎంకే పార్టీ సారథ్యంలోని సంకీర్ణ కూటమి మొత్తం 234 స్థానాల్లో పోటీ చేయగా, 144 చోట్ల విజయం దక్కింది. అన్నా డీఎంకే ఏకంగా 130 చోట్ల గెలుపు సాధించింది. హీరో విజయ్ ఇందుకు పూర్తి భిన్నంగా తమిళనాడు ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీచేశారు. ఏ పార్టీతోనూ ఆయన పొత్తు పెట్టుకోలేదు. ఏ కూటమిలోనూ చేరలేదు. అయినా విజయ్‌ను ఘన విజయం వరించింది. తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే, ఏఐఏడీఎంకేల ఆధిపత్యానికి గండి కొడుతూ టీవీకే సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది.

## మమత ఎత్తులకు కమలం పై ఎత్తులు

- **పక్కా వ్యూహంతో బంగాల్‌ను కైవసం చేసుకున్న బీజేపీ**

**టీ మీడియా, మే 4, ఢిల్లీ బ్యూరో :**

బంగాల్‌లో బీజేపీ ఘన విజయం సాధించగా, 15 ఏళ్లపాటు ఏకఛత్రాధిపత్యంగా పాలించిన మమతా బెనర్జీ టీఎంసీ సర్కార్? ఓటమి పాలైంది. ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడమే టీఎంసీ కొంప ముంచిందా? ఆ పార్టీ ఓటమికి గల ప్రధాన కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.మమతా బెనర్జీ 15 ఏళ్లపాటు బంగాల్?ను పాలించారు. సుదీర్ఘ పాలన చేసే ఏ రాజకీయ పార్టీకైనా సహజంగా కొంత మేర ప్రజావ్యతిరేకత రావడం సహజం. కానీ ఈసారి తీవ్ర అసంతృప్తి నెలకొంది. 15 ఏళ్ల క్రితం మమత 'మా, మాటి, మనుష్'? (తల్లి, నేల, ప్రజలు) అనే నినాదంతో టీఎంసీని గెలిపించారు. వరుసగా మూడు సార్లు ఆమె బంగాల్? అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి ఈ నినాదమే మూలస్తంభంగా నిలిచింది. కానీ ఈసారి పరిస్థితి మొత్తం తారుమారు అయ్యింది. నిరుద్యోగం, స్థానిక నేతలపై ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. పైగా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలు నిరంతరం టీఎంసీ నేతలపై దాడులు చేశాయి. దీనిని అవినీతిపై పోరాటంగా వర్ణిస్తూ బీజేపీ ఓటర్లను ఆకర్షించింది.

**మహిళా ఓటర్లు**

చాలా కాలంగా టీఎంసీ ఎన్నికల విజయానికి మహిళలే వెన్నెముకగా నిలిచారు. గత దశాబ్దకాలంగా మమత ఈ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు అనేక మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. వీటిలో లక్ష్మీ భండార్? (నగదు బదిలీ పథకం), బాలికల కోసం కన్యాశ్రీ పథకం లాంటివి ఉన్నాయి. అయితే ఈసారి బీజేపీ ఈ మహిళా ఓటర్లను తనవైపు తిప్పుకుంది. టీఎంసీకి పోటీగా మహిళల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాదు ఆర్?జీ కర్ మెడికల్ కాలేజ్ హత్యాచారం కేసును ప్రధాన అస్త్రంగా మలుచుకుంది. అంతేకాదు బాధితురాలి తల్లికి పానిహటి స్థానంలో తమ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపింది. ఇది కాషాయ పార్టీకి కలిసొచ్చింది. ఆమె విజయం సాధించింది.

**ముస్లిం ఓట్లు**



బంగాల్?లో ముస్లిం జనాభా దాదాపు 27 శాతం మేర ఉంది. బంగాల్?లో ఎవరు అధికారంలోకి రావాలో నిర్ణయించడంలో వీరిదే కీలక పాత్రగా ఉంది. ఇంతకు ముందు టీఎంసీ ఈ ముస్లిం సమాజం అధికంగా ఉన్న ప్రాంతాల్లో 75 స్థానాలను గెలుచుకుంది. కానీ ఈసారి సీన్ పూర్తిగా మారిపోయింది. రాజకీయంగా కీలకమైన మాల్దా, ముర్షిదాబాద్?, ఉత్తర దినాజ్?పుర్? జిల్లాల్లో స్పష్టంగా మార్పు కనిపించింది. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడడం, ఓటర్ల జాబితాలో సమస్యలు, పాలనపై ఆందోళనలు పెరిగాయి. దీనిని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్? అక్కడ బలపడింది. పైగా ఆల్? ఇండియా మజ్లిస్?-ఎ-ఇత్తెహాదుల్? ముస్లిమీన్? (ఏఐఎంఐఎం) కూడా ఓట్లను చీల్చే శక్తివంతమైన పార్టీగా ఎదిగింది. ఇవన్నీ ఈ ఎన్నికల్లో టీఎంసీని తీవ్రంగా దెబ్బతీశాయి.బంగాల్?లో రెండు దశలో పోలింగ్ జరిగింది. 2026 ఏప్రిల్? 23న జరిగిన మొదటి దశ పోలింగ్?లో 93.19 శాతం ఓటింగ్, ఫిబ్రవరి 29న జరిగిన రెండో దశ పోలింగ్?లో 91.66 శాతం ఓటింగ్? నమోదు అయ్యింది. మొత్తం కలిపి బంగాల్?లో 92.47 శాతం ఓటింగ్ జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఓటింగ్ జరగడం ఇదే మొదటిసారి. అయితే పెరిగిన ఓటింగ్ బీజేపీకి కలిసొచ్చినట్లు తెలుస్తోంది. ఎస్?ఐఆర్? తర్వాత ఓటర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగిస్తారనే భయంతో, చాలామంది ఇతర ప్రాంతాల్లో ఉన్న బంగాల్ పౌరులు, వలస కార్మికులు స్వరాష్ట్రానికి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నారు. ఇలా వచ్చిన వలస కార్మికుల్లో మెజార్టీ ఓటర్లు బీజేపీకే ఓటేసినట్లు ట్రెండ్స్ ను చూస్తే అర్థమవుతోంది.బంగాల్?లో జనాభాలో 17 శాతంగా ఉన్న షెడ్యూల్ కుల సమూహం మతువా. వీరిని ఆకట్టుకునేందుకు బీజేపీ ప్రత్యేక ప్రణాళిక వేసి, అనేక తాయిలాలు ప్రకటించింది. వీరి మద్దతు బీజేపీ విజయానికి ప్రధాన కారణమైంది.

**బీజేపీ యంత్రాంగం**

వాస్తవానికి బంగాల్?లో టీఎంసీకి క్షేత్రస్థాయిలో బలమైన యంత్రాంగం, వీరవిధేయులైన కార్యకర్తలు ఉన్నారు. దీనిని ఓవర్ టేక్ చేస్తూ, ఈసారి బీజేపీ తన శాయశక్తులా బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తన కార్యకర్తలను ఇంటిఇంటికీ వెళ్లి ప్రచారం చేసేలా చేసింది. పైగా బీజేపీకి డిజిటల్ ప్రచారం కూడా బాగా కలిసొచ్చింది. ఇవన్నీ మమతా బెనర్జీకి నష్టం కలిగించాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అవినీతి కుంభకోణాలు**

ఇక మమత హయాంలో అనే అవినీతి ఆరోపణలు టీఎంసీ పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఉపాధ్యాయుల నియామకంలో జరిగిన అక్రమాలు ఆ పార్టీని ఇరకాటంలో పడేశాయి. మాజీ మంత్రి పార్థ ఛటర్జీ అనుచరుల ఇళ్లలో కోట్లాది రూపాయలు దొరకడం, ఆ విజువల్స్ నెట్టింట వైరల్ కావడంతో పార్టీకి నష్టం జరిగింది. శారద, నారద లాంటి పాత కుంభకోణాల గురించి కూడా విపక్షాలు ప్రస్తావిస్తూ టీఎంసీ అవినీతిలో కూరుకుపోయిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఇవన్నీ మమత సర్కార్?ను తీవ్రంగా దెబ్బతీశాయని చెప్పకతప్పదు.

**ఎస్ఐఆర్ ఎఫెక్ట్**

?ఈ ఎన్నికల ప్రచార సమయంలో అక్రమ వలసదారులను దేశం నుంచి తరిమేస్తామని బీజేపీ స్పష్టంగా పేర్కొంది. అంతేకాదు మమత సర్కార్? అక్రమ వలసదారులకు అండగా నిలుస్తోందని ఆరోపించింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు స్థానిక ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని పేర్కొంది. దీనికి బలం చేకూరుస్తూ ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? చేపట్టి సుమారు 89 లక్షల మంది పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించింది. ఇందులో ఎక్కువ మంది టీఎంసీ మద్దతుదారులేనని ఓ అంచనా. ఇది కూడా టీఎంసీకి గట్టి ఎదురుదెబ్బేనని చెప్పకతప్పదు. ఈ విధంగా పలు కారణాలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీని తీవ్రంగా దెబ్బతీశాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## కేరళలో కాంగ్రెస్ విజయం

### గెలుపు వెనక తెలంగాణ సీఎం వ్యూహాలు

**టి మీడియా, మే4, హైదరాబాద్ బ్యూరో :**




కేరళలో కాంగ్రెస్ విజయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి నాయకులు, కార్యకర్తలు విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయానికి నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ, మల్లికార్జున్? ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీకి అభినందనలు తెలియజేశారు. కేరళలో ప్రచారం సందర్భంగా తనపై తమ ప్రేమను కురిపించిన యూడీఎఫ్ మద్దతుదారులకు, కేరళ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలందరి తరఫున తాను వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని అన్నారు. మనం అభివృద్ధిని విశ్వసిస్తామని, ఒక దశాబ్దం పాటు నిరాశ, ద్రోహం తర్వాత కాంగ్రెస్? ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక గొప్ప భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ మేరకు రేవంత్? రెడ్డి ట్వీట్ చేశారు.

**కేరళం కాంగ్రెస్ విజయంలో రేవంత్ రెడ్డి పాత్ర**

కేరళలో కాంగ్రెస్ విజయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. యూడీఎఫ్ విజయంలో సీఎం

మిగతా 2లో..



## అ'ధనం'గా చెల్లిస్తేనే ఆరోగ్య శ్రీ

- ప్రైవేట్ ఆసుపత్రుల వసూళ్లతో లబోదిబోమంటున్న రోగులు
- ప్రైవేటు దందాతో లబోదిబోమంటున్న రోగులు

2లో..

## బంగాల్‌లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ

### తొలిసారిగా కమలం సర్కార్

- **టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం**

**టీ మీడియా, మే 4, ఢిల్లీ బ్యూరో :**

బంగాల్ రాజకీయాల్లో చరిత్రాత్మక మలుపు తిరిగింది. 15 ఏళ్ల పాటు అఖండ ఆధిపత్యంతో కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ బీజేపీ ఘన విజయం సాధించింది. 'మా, మాటీ, మానుష్' నినాదంతో అధికారంలోకి వచ్చిన టీఎంసీ, అదే ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయి ఓటమిని చవిచూసింది. 2021లో చేజారిన అవకాశాన్ని 2026లో బీజేపీ భారీ మెజారిటీతో అందిపుచ్చుకుని బంగాల్? రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

**ఉన్నతస్థాయి వరకు టీఎంసీ నాయకులపై అవినీతి ఆరోపణలు**

బంగాల్‌లో బీజేపీ ప్రభంజనానికి ప్రధాన కారణం టీఎంసీ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకత. 15 ఏళ్ల పాలనలో కింది స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా స్కూల్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, రేషన్ పంపిణీ లోపాలు, బొగ్గు, ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్ఠను

3లో..



# అ'ధనం'గా చెల్లిస్తేనే ఆరోగ్య శ్రీ

- ప్రైవేట్ ఆసుపత్రుల వసూళ్లతో లబోదిబోమంటున్న రోగులు
- ప్రైవేటు దందాతో లబోదిబోమంటున్న రోగులు



**టి మీడియా, మే4, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఈహెచ్?ఎస్? ఇతర బీమాల పేరుతో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నాయి. ఎలాంటి బిల్లులు, రసీదులు ఇవ్వకుండా కేవలం సొమ్ము మాత్రమే తీసుకుంటున్నారు. ఆసుపత్రుల సిబ్బంది రోగుల నుంచి నగదు డిమాండ్ చేస్తూ ఆధారాలు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. గతంలో ఆరోగ్య శ్రీ జాబితాలో ఉన్న పేషెంట్లకు సంబంధించి ప్రతి ప్రొసీజర్?కు ఒక ప్యాకేజీ రూపంలో ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్యాకేజీ ధరలను సైతం సర్కారు మారుస్తూ వస్తుంది. అయినప్పటికీ పలు ఆసుపత్రులకు ధనదాహం తీరడం లేదని రోగులు లబోదిబోమంటున్నారు. కేటాయించిన ప్యాకేజీల్లోనే చికిత్సలు చేయకుండా అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్య మిత్ర సిబ్బంది పట్టనట్లు వ్యవహరిస్తుండటం, లోపాయికారీ ఒప్పందాల కారణంతో చూసీచూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల వరంగల్?కు చెందిన గృహిణి గర్భాశయ సంబంధిత వ్యాధితో వారం క్రితం శివారులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. వైద్యులు గర్భ సంచి తొలగించాలని నిర్ణయించారు. దాదాపు రూ.2.5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో ఆరోగ్య శ్రీ పథకంలో రూ.లక్షన్నర వరకు వస్తుందని చెప్పి మిగతా నగదు రూ.లక్ష చెల్లించాలన్నారు. ఇక వారికి వేరే దారిలేక రూ.లక్ష చెల్లించారు. కానీ ఈ రూ.లక్షకు సంబంధించి చిన్న రసీదు కూడా ఇవ్వకపోవడంతో ఏమిటని ప్రశ్నించగా, అది అంతే అన్న సమాధానం రావడంతో రోగి బంధువులు అవాక్కయ్యారు. బీమా సంస్థలను మోసం చేస్తున్న ఆసుపత్రులు : ఆరోగ్య శ్రీ కాకుండా కొన్ని ఆసుపత్రులు ప్రైవేటు బీమా సంస్థలను కూడా మోసం చేస్తున్నాయి. మెదక్? జిల్లాకు చెందిన ఓ వ్యక్తి గుండె సంబంధిత వ్యాధితో శివారులోని ఆసుపత్రిలో చేరగా, ఆపరేషన్? చేయాలని వైద్యులు నిర్ణయించారు. దీని కోసం రూ.లక్షలు ఖర్చవుతాయని తేల్చారు. వారికి ప్రైవేటు ఆరోగ్య బీమా ఉంది. అందులో అంత వచ్చే అవకాశం లేదని రూ.2 లక్షలు అదనంగా నగదు చెల్లించాలని కోరారు. వాస్తవానికి ప్రధాన చికిత్సలకు అయ్యే ఖర్చులను బీమా కంపెనీ నుంచి మినహాయించుకొని మిగతా వాటికి బిల్లులు ఇస్తారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇదంతా అధికారికంగా జరుగుతుంది. మరికొన్ని ఆసుపత్రుల్లో మాత్రం అదనంగా నగదు చెల్లించాలని డిమాండ్? చేస్తున్నారు. బీమా కార్డుతో చికిత్సలు పూర్తయినా మరింత పిండుకునేందుకు ఇలా నగదు కింద తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఇటువంటి అక్రమ దందాలను అరికట్టే బాధ్యత కలిగిన అధికారులే ఈ తరహా దందాకు పాల్పడుతున్నారు. వీరు చేసే పనులు చూస్తూ రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రైవేటులో 90 శాతం శస్త్రచికిత్సలే

మాతృత్వపు మమకారాన్ని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు ఆసుపత్రులు జేబులు ఖాళీ చేస్తున్నారు. అనవసర ఆందోళనలు కలిగిస్తూ కడుపు కోతలు మిగుల్చుతున్నారు. చిన్న చిన్న కారణాల పేరిట అక్రమంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది సర్కారు దవాఖానాలతో పోలిస్తే ప్రైవేటులోనే అత్యధికంగా ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రైవేట్?కి వెళ్లిన వారికి 90 శాతం శస్త్ర చికిత్సలే చేస్తున్నారు. ప్రతి నెల పరిశీలన, ఔషధాలతో కలిపి రూ.10 వేలకు పైగా బిల్లులు వేస్తున్నారు. గర్భిణి కుటుంబ పరిస్థితిని వివరించకుండానే శస్త్ర చికిత్సను సిద్ధం చేయడం పరిపాటిగా మారింది. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ దవాఖానాలకు గర్భిణులు తరలివచ్చేలా సిబ్బందితో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. ఫలితంగా చాలా వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. తల్లీబిడ్డల భవిష్యత్తు దృష్ట్యా సాధారణ ప్రసవాలు పెంచడమే లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పర్యవేక్షణ పెంచి కోతలు లేని కాన్పులకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి జిల్లాలోని యంత్రాంగం చొరవతో చాలా వరకు పరిస్థితులు మారి మళ్లీ మొదటికి వచ్చాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ సాధారణ కాన్పుతో పోలిస్తే సీ సెక్షన్? అధికంగా జరుగుతున్నాయి.

# కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**టీ మీడియా, మే 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం కాశీంనగర్ గ్రామానికి సంబంధించిన మినుముకుంట కట్టని కాంగ్రెస్ నాయకుడు ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ కుంట కట్టను పునారవతం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ నాయకులు, రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు రాము మాట్లాడుతూ కాశీంనగర్ గ్రామానికి చెందిన మినుముకుంట, పుల్లయ్య కుంట అనే కట్టని గ్రామంలోని ఓ కాంగ్రెస్ నాయకుడు తన పంట పొలంలో ఉందని ధ్వంసం చేస్తున్నాడు. ఈ కుంటకి గత 20 సంవత్సరాల నుండి పనికహార పథకం, మిషన్ కాకతీయ పథకం కింద సంబంధించిన పనులు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కట్టకి తూము, అలుగు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కట్ట తొలగించడం వల్ల రైతులు పొలం దగ్గరికి వెళ్లడానికి, కింది భాగంలో ఉన్న బోర్లకి భూగర్భ జలం సంబంధించిన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు అని వచ్చిన అధికారులను కూడా బెదిరించడం జరిగిందని, కట్టని మళ్లీ పునర్నిర్మాణం మనం చేయాలని ప్రభుత్వానికి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వర్ష కాలంలో వరదలు రావడంతో వరదలో పంట పొలాలు కొట్టుకుపోతాయని దానితో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా తాతా ముత్తాతల నుండి పొలాల దగ్గరికి కట్టపై నుండి నడుచుకుంటూ వెళ్తున్నామని, ఈ కట్ట తీసివేయడం ద్వారా వందల ఎకరాలకి సంబంధించిన రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కట్టకు సంబంధించిన మట్టిని పక్కనే ఉన్న బావిని పూడ్చి వేయడం జరిగిందని, ఈ బావిని పూడ్చడంతో గ్రామదేవతకు సంబంధించిన పూజ వస్తువులను కడగడానికి గ్రామ దేవత దగ్గరికి వెళ్లడానికి బాట నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కట్టని యధావిధిగా పునరావతం చేయాలని అధికారులని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, నాయకులు రఘు వర్ధన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఉల్లెందుల రాములు, ఉల్లెందుల ఎర్రన్న, ఉల్లెందుల తిరుపతయ్య, గుండె మోని మధు, గుండెమోని, బాలరాజు, గుండెముని, హనుమంతు, గుండెమౌని, ఆనంద్. నక్క మోని చిన్న రాము, నక్క ముని మహేష్, నక్క మౌని నరేష్, రేవల్లి వెంకటయ్య, నక్క బుడ్డమ్మ, నక్క మోని శివకుమార్, సంఘం మౌని కురుమూర్తి, పెద్దగూడెం రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సంబరాలు



**టీ మీడియా, మే 4, ఆత్మకూర్:**
5 రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అ స్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్. రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడంతో ఆత్మకూరు మండలంలో బిజెపి సంబరాలు అంబరాన్ని అంటాయి పశ్చిమ బెంగాల్లో రాక్షస నిరంకుశ నియంత పాలనకు స్వస్తి చెప్పి రామరాజ్య పాలనకు ప్రజలు స్వాగతం పలకడం జరిగింది. అదేవిధంగా అస్సాం పుదుచ్చేరిలో కూడా ఘనవిజయం సాధించడం జరిగింది. తమిళనాడు లో కూడా బిజెపి గతం కంటే ఎక్కువ స్థానాల్లో గెలవడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మకూరు మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశం మొత్తం బిజెపి పాలిస్తుందని రామరాజ్యపాలన వస్తుందని తెలియజేశారు. మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి అవినీతి లేని కుటుంబ పాలన లేని పార్టీ అని సిద్ధాంతాలతో విలువలతో కూడిన బిజెపి పార్టీని భారతదేశం మొత్తం ఆశీర్వదిస్తుందని తెలియజేశా రు. తరువాత ఈరోజు 66వ పుట్టినరోజు జరుపుకుంటున్న పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మండల సురేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ జిల్లా నాయకులు జిందె శ్రీనివాసులు, ఉపసర్పంచ్ ఎల్లన్న, ప్రధాన కార్యదర్శి పుల్లారి రమేష్ కార్యదర్శి నరేష్ జిల్లా నాయకులు ఆనంద్ , బోరెల్లి రాము , కొండాపురం రాము , వడ్డే నరసింహ , సమ్మద్ బాలరాజు యాదవ్, రామకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**టీ మీడియా, మే 4, ఖమ్మం:**
పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు, వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.



## 24 ఏండ్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

**టీ మీడియా, మే 04, రామకృష్ణాపూర్;**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల 2001-2002 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గద్దె రాగడి బీమా గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా గురువులకు పూల గుచ్చాలతో స్వాగతం పలికారు, గురువులను శాలువాలతో సన్మానం చేశారు. 24 ఏళ్ల తర్వాత విద్యార్థులందరూ గడిచిన మధుర క్షణాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడడం గర్వంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

# బంగాల్‌లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)

దెబ్బతీశాయి. కొందరు మంత్రులు, కీలక నేతల ఇళ్లలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం కావడం, మధ్యతరగతి, చదువుకున్న వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ వ్యతిరేకతను బీజేపీ సమర్థంగా తనవైపు తిప్పుకోవడంలో సఫలమైంది. సందేశ్‌ఖాలీలో మహిళలపై అకృత్యాలు సాగించిన టీఎంసీ స్థానిక నేతలుమమతా బెనర్జీకి అండగా నిలిచే మహిళలు ఈ ఎన్నికల్లో మాత్రం దూరమయ్యారు.

### సందేశ్‌ఖాలీ ఘటనల్లో

మహిళలపైజరిగినదాడులు, భూకబ్జాల ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అలాగే కోల్‌కతాలో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి హత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందన్న భావన బలపడింది. 'లక్ష్మీ భండార్' వంటి పథకాలు ఉన్నప్పటికీ, ఈ అసంతృప్తి మహిళలను బీజేపీ వైపు మళ్లించింది.

### హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణతో రాజకీయంగా బీజేపీకి లాభం

రాజకీయంగా బీజేపీకి లాభించిన మరో కీలక అంశం హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ. టీఎంసీ మైనార్టీలను ప్రసన్నం చేసుకునే రాజకీయాలు చేస్తోందన్న బీజేపీ ప్రచారం గ్రామీణ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. పౌరసత్వ సవరణ చట్టం అమలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మతువా సమాజం, ఇతర శరణార్థుల్లో బీజేపీపై విశ్వాసాన్ని పెంచింది. నదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పౌరసత్వం కల నెరవేరుతుందన్న ఆశ బీజేపీకి ఓటు బ్యాంక్‌గా మారింది. అదే సమయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. నకిలీ ఓట్ల తొలగింపు, పారదర్శకత పెంపు వల్ల నిజమైన ఓటర్లే పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం మార్పుకు సంకేతంగా నిలిచింది. టీఎంసీని ఓడించే ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని భావించిన ప్రజలుప్రతిపక్ష పార్టీల బలహీనత కూడా బీజేపీకి కలిసి వచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. టీఎంసీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు ఈ పార్టీలకు కాకుండా నేరుగా బీజేపీకి మద్దతు ఇచ్చారు. ఫలితంగా ప్రతిపక్ష ఓటు చీలిక జరగకుండా బీజేపీకి ఏకపక్ష లాభం దక్కింది. టీఎంసీని ఓడించగల ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న భావన ప్రజల్లో బలపడింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం కూడా బీజేపీకి మేలు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్న సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ పలు సభల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల అభివృద్ధిని బంగాల్‌తో పోల్చుతూ చేసిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి.

### గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన బీజేపీ

బంగాల్‌లో బీజేపీ నాయకత్వం ఈసారి గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విపక్ష నేత సువేందు అధికారి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. ఒకప్పుడు టీఎంసీలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీ బలహీనతలను బాగా అర్థం చేసుకుని వ్యూహాలు రచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ చేయడం పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారంలో పాల్గొని కేడర్‌లో ఉత్సాహాన్ని పెంచారు. మమతా బెనర్జీ లక్ష్యంగా మోదీ చేసిన భావోద్వేగ ప్రసంగాలు కాషాయ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మొత్తం మీద ప్రజా వ్యతిరేకతను అంచనా వేయడంలో టీఎంసీ విఫలమైంది. అవినీతి కుంభకోణాలు, మహిళల భద్రతపై ఆందోళనలు తృణమూల్ ఓటమికి ఒక ఎత్తైతే క్షేత్ర స్థాయిలో పక్కా వ్యూహంతో అడుగులు వేయడం బీజేపీకి చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

# రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు

- విద్యుత్ సరఫరాకు అంతరాయం



**టీ మీడియా, మే 4, అమరావతి :**
రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు జనాలను ఇక్కట్లకు గురి చేశాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురవటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. చాలా ప్రాంతాల్లో చెట్లు విరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రకాశం జిల్లా ఒంగోలులో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆదివారం సాయంత్రానికి వాతావరణం మారిపోయింది. మూడు గంటల పాటు ఉరుములు, మెరుపులు భారీవర్షం కురవటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వర్ష ప్రభావంతో గంటల పాటు విద్యుత్‌ను నిలిపివేశారు. తిమ్మనపాలెంలో విద్యుత్ స్తంభం నెలకొరిగింది. జె.పంగులూరు మండలంలో చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. దీంతో రాకపోకలకు కాసేపు అంతరాయం ఏర్పడింది. శంకరాపురం, ఈదర అగ్రహారం, మారెళ్ల సబ్‌స్టేషన్ పరిధిలో 20 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

అద్దంకి నియోజకవర్గంలోనూ జోరుగా వర్షం కురిసింది. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులు ఏర్పడ్డాయి. భీకర శబ్దంతో మెరుపులు రావటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. జోరుగా వర్షం కారణంగా విద్యుత్‌ను అధికారులు నిలిపివేశారు. పర్చూరు నియోజకవర్గంలో పలుచోట్ల ఈదురుగాలులుతో కూడిన వర్షం కురిసింది. సాయిబాబా దేవాలయం సమీపంలో భారీచెట్టు ఓ దుకాణంపై కూలిపోగా, పెద్దివారిపాలెంలోని అంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం కూలిపడింది. ఓ ఇంటి పైకప్పు గాలికి కొట్టుకుపోయింది. పెద్దివారిపాలెం, కొల్లవారిపాలెంలో పెనుగాలులకు 30 విద్యుత్ స్తంభాలు నెలకొరగగా, సరఫరా నిలిపివేశారు. దర్శి నియోజకవర్గంలోని ఈదురుగాలులు, పిడుగుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

**నిలిచిపోయిన వాహనాల రాకపోకలు**

నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులుతో వర్షం కురిసింది. చాగణం సమీపంలో రోడ్డుపై చెట్టు విరిగిపడి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సైదాపురం, రాపూరు మార్గంలోనూ చాలాసేపు వాహన రాకపోకలు నిలిచాయి. కావలిలో మెరుపులు భారీ ఈదురుగాలులు రావటంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఎన్టీఆర్ జిల్లా, నందిగామ ప్రాంతంలో వాతావరణం మారటంతో అప్రమత్తమైన రైతులు కల్లాల్లో ధాన్యం, మొక్కజొన్న తడవకుండా పట్టాలు కప్పేశారు. ఉరుములు మెరుపులు కారణంగా కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. తిరువూరులో ఉరుములు, మెరుపులు సహా చిరుజల్లులతో వర్షం కురిసింది. రాజుగూడెంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలంలో ఈదురుగాలుల తీవ్రతకు ఉద్యాన తోటలు దెబ్బతిన్నాయి.

కోత దశలో ఉన్న మామిడికాయలు రాలిపోయాయి. నిమ్మ, మామిడి, సపోటా తోటలకు నష్టం వాటిల్లింది. కుమ్మరకొండూరులో నోటి రవీంద్రమ్మ, కందులవారిపాలెం హరిజనవాడలో దారామాల కొండయయ్యకు చెందిన ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. 29 విద్యుత్తు స్తంభాలు, 3 ట్రాన్స్?ఫార్మర్లు కూలినట్లు ట్రాన్స్?కో సిబ్బంది ప్రాథమికంగా గుర్తించారు.

జలదంకి మండలం చామదాలలో పిడుగు పడి గొర్రెలకాపరి ఆత్మకూరి పెంచలయ్య (42) మృతి చెందారు. మరోవైపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కురిసిన వర్షాలకు రహదారుల పక్కన, కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం భీమేశ్వరాలయం సమీపంలో జి.రాగంపేటకు చెందిన కౌలురైతు పెన్నాడ అర్జునరావు (63) పిడుగుపాటుకు గురై మృతి చెందారు.

# కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర

## వామపక్షాల అడ్డాలోనూ 'కమల వికాసం



**టి మీడియా, మే4, చెన్నై :**
కేరళ రాష్ట్ర రాజకీయాల్లో అధికార, విపక్ష కూటములకు సవాలు విసురుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నెమ్మదిగా పుంజుకుంటోంది. దాదాపు పదేళ్ల తర్వాత ఈ రాష్ట్రంలో బీజేపీ మళ్లీ ఖాతా తెరిచింది. తాజాగా వెలువడ్డ అసెంబ్లీ ఫలితాల్లో ఆ పార్టీ మూడు స్థానాల్లో విజయం సాధించి తమ ఉనికి చాటుకుంది. అయితే ఈ ఎన్నికల్లో నెగ్గిన ముగ్గురిలో ఇద్దరు అభ్యర్థులు గతంలో నరేంద్రమోదీ కేబినెట్?లో పనిచేసిన మాజీ కేంద్రమంత్రులే కావడం విశేషం.

**మూడు స్థానాల్లో వికసించిన కమలం**

తాజా ఎన్నికల్లో బీజేపీ నేమోం, చాతన్నూర్, కాళకూటం నియోజకవర్గాల్లో సత్తా చాటింది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేబీ ఒకటి కంటే ఎక్కువ సీట్లు నెగ్గడం ఇదే తొలిసారి. ఆ పార్టీకి 2016లో తొలిసారి ఒక ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో నేమోం స్థానంలో పార్టీ సీనియర్ నేత రాజగోపాల్ ఒక్కరే విజయం సాధించారు. ఇక 2021లో ఆ సీటులో కూడా బీజేపీ ఓడిపోయింది. దీంతో గత అసెంబ్లీలో బీజేపీ ప్రానినిధ్యం లేకుండా పోయింది. ఈ విజయం కేరళలో బీజేపీకి ఒక కొత్త ఉత్సాహాన్నిస్తుందనడంలో సందేహం లేదు.

**వామపక్షాల అడ్డాలో తొలిసారిగా**

కేరళ అసెంబ్లీ ఫలితాల్లో ఆసక్తి కనబర్చిన స్థానాల్లో చాతన్నూర్ ఒకటి. కొల్లాం జిల్లాలోని చాతన్నూర్ నియోజకవర్గం వామపక్షాలు, మితవాద కూటములదే హవా. అయితే తాజా ఎన్నికల్లో ఆ ఆధిపత్యానికి తెరదించుతూ చాతన్నూర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగిరింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ రెండో స్థానానికి పరిమితమైన కషాయ పార్టీ ఈసారి విజయం దక్కించుకుంది. బీజేపీ అభ్యర్థి బీబీ గోపకుమార్ ఈ స్థానం నుంచి 4398 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**నేమోంలో తిరిగి పట్టు సాధించిన బీజేపీ**

కేరళ రాజకీయాల్లో నేమోం నియోజకవర్గం 'కేరళ వారణాసి'గా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ బీజేబీ రెండోసారి (2016 తర్వాత) తిరిగి పట్టు నిలుపుకుంది. త్రిముఖ పోరు సాగిన ఈ స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ విజయం సాధించారు. ఆయన ప్రత్యర్థి వీ శివంకుట్టి (కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్)పై 4978 ఓట్ల తేడాతో నెగ్గారు. గతంలో 2024 సాధారణ ఎన్నికల్లో తిరువనంతపురం లోక్?సభ నుంచి పోటీ చేసిన రాజీవ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్?కు గట్టిపోనిచ్చారుయ.

**కాళకూటంలో స్వల్ప మెజార్టీ**

కాళకూటం నియోజకవర్గంలో బీజేపీ ఎట్టకేలకు చరిత్ర సృష్టించింది. మాజీ కేంద్ర మంత్రి వీ మురళీధరన్ 428 ఓట్ల అతి స్వల్ప మెజార్టీతో గట్టెక్కారు. తీవ్ర ఉత్కంఠ మధ్య సాగిన లెక్కింపులో ఆయన తన సమీప అభ్యర్థి కడకంపల్లి సురేంద్రన్ పై గెలుపొందారు.

# కేరళలో కాంగ్రెస్ విజయం

(మొదటి పేజీ తరువాయి..)

రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కేరళ సీఎం విజయన్‌ను వారి సమయం అయిపోయిందని, వెళ్లిపో అని నేరుగా విమర్శించారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిని ఎక్కువ చేసి చూపించిన విజయన్‌ను నిలదీయడంతో పాటు లేఖలు కూడా రాశారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూడమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, రుణమాఫీ, ఉచిత బస్సు, సన్న బియ్యం వంటి కార్యక్రమాలను ప్రచారంలో వివరించారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. బీజేపీకి సీపీఎం నాయకులు ఎలా మద్దతు ఇచ్చారో తమ ముఖ్యమంత్రి నేరుగా స్పష్టం చేశారని తెలిపారు. సీపీఎంకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనన్న విషయాన్ని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారన్నారు. మోదీకి పరోక్షంగా మద్దతు ఇచ్చిన సీపీఎంను అక్కడి ప్రజలు ఓడించారని పేర్కొన్నారు. ప్రత్యర్థిని గుర్తించి కాంగ్రెస్ విజయం అవసరాన్ని కేరళ ప్రజలకు రేవంత్ రెడ్డి తెలిపారని చెప్పారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తర్వాత రేవంత్ రెడ్డి అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా ఉన్నారన్నారు. మోదీ ఒంటరిగా వచ్చినా, మోదీతో కలిసి కేసీఆర్ వచ్చినా రాజకీయ క్షేత్రంలో ఎదుర్కొని రేవంత్ రెడ్డి మట్టికరిపించగలడని అన్నారు. కేరళ కాంగ్రెస్ విజయంలో రేవంత్ రెడ్డి పాత్ర ఉండటం అందరికీ గర్వకారణమన్నారు. దేశానికి తన ప్రతిభను చాటిన రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

**రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం**

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అద్భుతమైన విజయం సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన ప్రతి చోట కాంగ్రెస్ విజయం సాధించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ తరఫున సీఎం కేరళలో మూడు రోజుల పాటు ప్రచారం చేశారన్నారు. అధికార సీపీఎంపైన రేవంత్ రెడ్డి పదునైన విమర్శలు చేయడంతో మంచి క్రేజ్ పొందారని, ఆయన ప్రసంగాలకు మంచి స్పందన వచ్చిందని వివరించారు. సోనియా, రాహుల్, ప్రియాంక తర్వాత కాంగ్రెస్?లో అత్యంత ప్రజాదరణ ఉన్న నేతగా రేవంత్ రెడ్డి ఎదిగారని తెలిపారు. తెలంగాణలో కూడా తిరిగి రెండోసారి కాంగ్రెస్ గెలుస్తుందన్న ధీమా కేరళ విజయంతో పెరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో తెలంగాణ, కేరళ, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉందని రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా దక్షిణాది రాష్ట్రాలు పని చేస్తాయని వివరించారు.

# 'ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత రానీయొద్దు

- ఉన్న మందులనే రాయండి'

**టీ మీడియా, మే 4, అమరావతి :**

ప్రభుత్వ ఆసుపత్రులు కొంతకాలంగా మందుల కొరతతో సతమతమవుతున్నాయి. మొత్తం 712 రకాల మందులలో 176 రకాలు ప్రస్తుతం ఆసుపత్రులకు అందుబాటులో లేవు. కేంద్ర ఔషధశాలలలో నిర్వహించే బఫర్ నిల్వలు కూడా తగ్గిపోయాయి. స్థానిక కొనుగోళ్ల ద్వారా సర్దుబాటు చేసే ప్రక్రియ సజావుగా సాగడం లేదు. ఈ పరిస్థితి పేద రోగులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఫలితంగా తగినంత నిల్వలు తిరిగి సమకూరే వరకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న మందులను మాత్రమే సూచించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.

**ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్**

ప్రభుత్వం ఏటా ఏపీఎంఎస్ఐడీసీ పరిధిలోని ఔషధాల విభాగానికి రూ.800 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తుండగా అందులో రూ.600 కోట్లు మందులకు, రూ.200 కోట్లు శస్త్రచికిత్స సామాగ్రికి కేటాయించినప్పటికీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్ సరిపోలేదు. దీని ఫలితంగా బోధనా ఆసుపత్రులలోనే కాకుండా ఇతర వైద్య సదుపాయాలలో కూడా మందుల కొరత తలెత్తింది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం మొదట ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ , వెక్టర్-బోర్న్ డిసీజెస్ నియంత్రణ జాతీయ కార్యక్రమం అంటువ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఇవన్నీ వైద్య, ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోకి వస్తాయి) కింద కేటాయించిన రూ.106 కోట్ల ఖర్చు చేయని మిగులు నిధులను కొరత ఉన్న



చోట అత్యవసర అవసరాలను తీర్చడానికి వినియోగించాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఈ నిధులను కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాలకు మందులను సేకరించి సరఫరా చేయడానికి వినియోగిస్తున్నారు. గత నెలలో రూ.30 కోట్ల విలువైన మందులను సేకరించిన తరువాత ఔషధ నియంత్రణ శాఖ ఇటీవల రూ.71.12 కోట్ల విలువైన 380 రకాల మందులను కొనుగోలు చేసింది. ఈ సరఫరాలు ఈ నెలలో ఆసుపత్రులకు చేరతాయని భావిస్తున్నారు. 2026-27 బడ్జెట్ నుంచి అమలులోకి వచ్చే ముందస్తు సర్దుబాటు చర్యల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

**ఐదుగురు అధికారుల నియామకం**

సీనియర్ అధికారుల సమావేశంలో మార్చి నెలలో సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి ఆసుపత్రులకు మందుల కేటాయింపుకు సంబంధించి చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా 10.62 కోట్ల పాంటోప్రజోల్ టాబ్లెట్లు 10.58 కోట్ల మెట్‌ఫార్మిన్ టాబ్లెట్లు (టైప్-2 డయాబెటిస్‌కు వాడేవి) 8.94 కోట్ల డైక్లోఫెనాక్ టాబ్లెట్లు (నొప్పి నివారణకు వాడేవి). అత్యధికంగా వినియోగించే ఐదు రకాల మందుల గురించి స్పష్టత పొందడానికి డేటా ఆధారిత విశ్లేషణ నిర్వహించేందుకు ప్రభుత్వం ఐదుగురు అధికారులతో కూడిన ఒక బృందాన్ని నియమించింది.

**అవసరానికి మించిన మందులు**

నెక్స్ట్ జెన్' 'డాక్టర్ కేర్' వ్యవస్థల నుంచి డేటాను ఉపయోగించి రోగి రికార్డులను క్రాస్-వెరిఫై చేసిన తర్వాత నివేదికను సమర్పించాలని వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. విశాఖపట్నం జీజీహెచ్ (ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి) ఇతర సౌకర్యాలలో కొంతమంది వైద్యులు వాస్తవ అవసరాలకు మించి రోగులకు మందులను సూచిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఒక సమీక్షా సమావేశంలో ఈ సమస్యను వివరించే నిర్దిష్ట ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. తత్ఫలితంగా ఈ మందులు నిజంగా రోగులకు చేరుతున్నాయా లేదా వేరే చోటికి మళ్లించనున్నాయా అనే సందేహాలను నివృత్తి చేయడానికి వైద్యులు జారీ చేసిన ప్రిస్క్రిప్షన్‌లపై ఆడిట్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

**'ఇ-ఔషధి' పోర్టల్‌లో నమోదు**

వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) అధ్యక్షతన ప్రామాణిక చికిత్సా మార్గదర్శకాలను రూపొందించి అన్ని ఆసుపత్రులకు పంపిణీ చేయనున్నారు. అంతేకాకుండా ఆసుపత్రి సూపరింటెండెంట్ల ఆధ్వర్యంలో జరిగే 'స్థానిక కొనుగోలు' మార్గాల ద్వారా ఔషధాల సేకరణలో అవకతవకలు గుర్తించాయి. తత్ఫలితంగా ప్రతి కొనుగోలుకు సంబంధించిన సమాచారాన్ని ఇ-ఔషధి పోర్టల్‌లో నమోదు చేయాలని వైద్య ఆరోగ్య సేవల విభాగం ఆదేశించింది.



## ఎమ్మెల్యే ఆదేశాలతో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టీ మీడియా, మే 4, పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి, స్వీట్లు పంపిణీ చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే రామ్ రెడ్డి, వెంకటేష్, సాగర్, యుగంధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, లక్ష్మణ్ నాయుడు, ముత్త రాములు, ముత్త కృష్ణయ్య నాయుడు, రామన్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలకృష్ణ నాయుడు, కర్ణాకర్ నాయుడు, లగిశెట్టి బాలరాజు, నవీన్ నాయుడు ,గ్రామ ప్రజలు , రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మరణంలోనూ వీడని బంధం

- ప్రేమ జంట బలవన్మరణం



**టీ మీడియా, మే 4, కడప :**

వారిద్దరిది ఏడేళ్ల నాటి ప్రేమ. ఒకరినొకరు ప్రాణంగా ప్రేమించుకుంటున్నారు. ఏ కష్టమొచ్చినా ఇద్దరు కలిసి పరిష్కరించుకునేవారు. ఒకరి కష్టంలో మరొకరు తోడున్నారు. యువతి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆ యువకుడే తన సొంత డబ్బులతో చదివిస్తున్నాడు. వారిద్దరి ప్రేమను చూసి దేవుడికి అసూయ కలిగింది. వారి మధ్య ఏం జరిగిందో తెలియదు. కానీ ఇద్దరు వేరు వేరు ప్రాంతాలలో ఆత్మహత్య చేసుకున్నారు. ప్రాణంగా ప్రేమించుకున్న ఆ ఇద్దరినీ మృత్యువు కూడా విడదీయలేకపోయింది. ఒకరి కోసం ఒకరు అన్నట్లుగా సాగిన వారి ఏడేళ్ల సుదీర్ఘ ప్రయాణం అర్ధాంతరంగా ముగిసింది. క్షణికావేశంలో వారు తీసుకున్న నిర్ణయం రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని నింపింది.

**వివరాల్లోకి వెళ్తే**

కడప జిల్లా చెన్నూరుకు చెందిన యోగేంద్ర కుమార్ వర్మ, హేమశ్రీలు గత ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరూ ప్రస్తుతం కడపలోని ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. హేమశ్రీ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో, యోగేంద్ర ఆమె చదువుకు అండగా నిలిచాడు. పగలు చదువుకుంటూనే, రాత్రి వేళల్లో డ్రైవర్‌గా పనిచేస్తూ వచ్చిన సంపాదనతో తనతో పాటు అమ్మాయిని కూడా చదివిస్తున్నాడు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో విధి వంచించింది.

**చిన్న గొడవ బలవన్మరణం**

నిన్న రాత్రి వీరిద్దరి మధ్య చిన్నపాటి మనస్పర్థలు తలెత్తాయి. ఆ క్షణికావేశంలో యోగేంద్ర కడపలోని తన చిన్నమ్మ ఇంటికి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హేమశ్రీ గుండె పగిలినంత పనైంది. తన ప్రియుడిని కడసారి చూసేందుకు హుటాహుటిన కడపకు వచ్చింది. అయితే, యోగేంద్ర తల్లిదండ్రులు ఆమెను లోపలికి రానివ్వకుండా, కనీసం మృతదేహాన్ని కూడా చూపించకుండా వెనక్కి పంపించారు.

**తీవ్ర మనస్తాపానికి గురై** ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి దూరమవ్వడం, కనీసం ఆఖరి చూపునకు కూడా నోచుకోలేకపోవడంతో హేమశ్రీ తీవ్ర మనస్తాపానికి గురైంది. తనూ లేని లోకంలో ఉండలేనంటూ హేమశ్రీ చెన్నూరుకు వెళ్లి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం రావడంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. ఇద్దరు డిగ్రీ విద్యార్థులు కావడంతో తమ స్నేహితులను చివరిసారిగా చూసేందుకు తోటి విద్యార్థులు తరలివచ్చారు.

## స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి విద్యుత్ వెలుగులు

- నక్సలిజం నిర్మూలనతో అభివృద్ధి బాటలో గ్రామం

**టీ మీడియా, మే 4, ఢిల్లీ బ్యూరో :**



ఒకప్పుడు నక్సలిజానికి అడ్డాగా పేరొందిన ఓ మారుమూల గ్రామం, కొండల నడుమ చిక్కుకుని కనీస సౌకర్యాలకు కూడా నోచుకోని పరిస్థితిలో ఉండేది. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా అభివృద్ధి వెలుగులు అందక, ఆ ప్రాంతంలో ప్రజలకు మనుగడ కష్టతరంగా సాగేది. సరైన రహదారి లేక వాహనాల రాకపోకలు కష్టసాధ్యంగా మారగా, సాయంత్రం వేళ కరెంట్? లేక చీకట్లతో పోరాడాల్సిన పరిస్థితి. చిన్నారుల చదువుకే అడ్డంకులు ఏర్పడిన పరిస్థితి. అయితే ఇప్పుడు అదే గ్రామం మార్పు దిశగా అడుగులు వేస్తోంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఇక ముగిసింది. చివరికి ఆ గ్రామంలోకి విద్యుత్ వెలుగులు వచ్చాయి. చీకట్లలో మగ్గిపోయిన ఆ ఊరు ఇప్పుడు అభివృద్ధి దారిలో ముందుకు సాగుతోంది.

**స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారి**

ఛత్తీస్?గఢ్?లోని సుక్మాలో ఓ మారుమూల సరిహద్దులో ఉన్న పుస్‌గుడా గ్రామంలోని ప్రజలు తరతరాలుగా ఎదురుచూసేది ఒక్కదాని కోసమే. అదే వారి ఇళ్లలోకి కరెంట్ రావాలని. చాలా కాలం పాటు ఈ ప్రాంతం నక్సలిజం ప్రభావానికి గురై, అభివృద్ధి పనుల వేగాన్ని అడ్డుకుంది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. నక్సలిజం పూర్తిగా నిర్మూలన దశకు చేరుకుంది. అందుకే స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారిగా ఇక్కడికి విద్యుత్ చేరింది. విద్యుత్ లభ్యత ప్రజలకు ఎంతో సౌకర్యాన్ని అందిస్తోంది.ఈ గ్రామంలోని ఇళ్లలో తొలిసారిగా బల్బులు వెలిగినప్పుడు, పిల్లల కళ్లలో మెరుపు, పెద్దల ముఖాల్లో సంతృప్తి స్పష్టంగా కనిపించాయి. సంవత్సరాలుగా లాంతర్లు, టార్చ్‌లైట్ల మసక వెలుతురులో జీవించిన గ్రామస్థులకు, ఆ క్షణం ఒక పండుగలా అనిపించింది. ఇకపై రాత్రులు వారు చీకట్లో ఉండాల్సిన అవసరం లేదని వారు ఎంతో సంతోషించారు. బదులుగా, ఈ వెలుగుతో కొత్త అవకాశాలు ఆవిర్భవిస్తాయని గ్రామస్థులు భావిస్తున్నారు. దంతో ప్రజలంతా ప్రభుత్వానికి తమ కృతజ్ఞతను తెలియజేశారు.?పుస్‌గుడా గ్రామానికి విద్యుత్తును తీసుకురావడం కేవలం ఒక సాంకేతిక పని మాత్రమే కాదు. అది కష్టంతో కూడుకున్న పని. ఎందుకంటే దట్టమైన అడవులు, కొండల నడుమ బృందం చూపిన ధైర్యం, అంకితభావం ప్రశంసనీయం. ఇది కేవలం విద్యుత్తు మాత్రమే కాదు, గ్రామ పిల్లల ఉజ్వల భవిష్యత్తు. ఇకపై పిల్లలు రాత్రిపూట చదువుకోగలుగుతారు, కుటుంబాలు లబ్ధి పొందుతాయి. గ్రామ ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**వాహనాలు ప్రవేశించడం అసాధ్యం**

ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్?లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్?గా పని చేస్తున్న హిలోన్ ధ్రువ్, "అనేక ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించడం అసాధ్యంగా మారింది. ఫలితంగా, విద్యుత్ స్తంభాలు, తీగలు ఇతర సామగ్రిని దట్టమైన అడవులు, ఎత్తైన కొండ ప్రాంతాల గుండా కేవలం మానవ శ్రమతోనే రవాణా చేయాల్సి వచ్చింది. ఈ ప్రయత్నంలో స్థానిక గ్రామస్థులు పూర్తి సహకారం అందించారు. దానివల్లే ఈ ప్రాజెక్ట్ సమయానికి పూర్తి కావడం సాధ్యమైంది" అని అన్నారు.

**106 ఇళ్లలో తొలిసారి విద్యుత్ కనెక్షన్లు**

ఈ ప్రాజెక్ట్ కింద, పుస్‌గుడాలోని 106 మంది గ్రామస్థులు మొట్టమొదటిసారిగా విద్యుత్ కనెక్షన్లను పొందారు. ఈ సంఖ్య తక్కువగా అనిపించినప్పటికీ, దీనిని సాధించడానికి పడిన కఠోర శ్రమ, పోరాటం అపారమైనవి. ఈ మాత్రం సౌకర్యాలు కూడా లేకుండా, ఇక్కడ ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు. ఎట్టకేలకు ఇప్పుడు వారి జీవితాల్లోకి ఓ మార్పు వచ్చింది.

**ప్రజల జీవనంలో కొత్త మార్పు**

ఈ విద్యుత్ రాకతో, పుస్?గుడాలో ప్రజల జీవనం మారడం ప్రారంభమైందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఇప్పుడు అక్కడి ప్రజలు ఆధునిక సౌకర్యాలను పొందగలుగుతున్నారని వారు అన్నారు. పిల్లల విద్య మెరుగుపడుతుందని కోరుకుంటున్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలు సులభతరం అవుతాయని అనుకుంటున్నారు. అలాగే సమాచార ప్రసార వ్యవస్థలు బలోపేతం అవుతాయని చెప్పారు. ఈ మార్పు కేవలం భౌతికమైనది మాత్రమే కాదు, ఇది గ్రామాన్ని సామాజికంగా, మానసికంగా కూడా ఒక కొత్త దిశలో నడిపిస్తుందని అందరూ ఆశిస్తున్నారు.

# ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

- రూ.లక్ష లంచం తీసుకుంటూ చిక్కిన జూనియర్ అసిస్టెంట్

**టి మీడియా, మే4, బోరబండ :**

సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసకుని అందినకాడికి దండుకోవాలనుకున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు చిక్కారు. బోరబండ జిహెచ్ఎంసీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్?గా పనిచేస్తున్న శ్రీలత లక్షరూపాయిలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్? హ్యాండెడ్?గా దొరికిపోయారు.

**ఏసీబీ అధికారుల కథనం ప్రకారం**

బోరబండ డివిజన్?కు చెందిన వెంకటేష్ తన ఇంటి నిర్మాణ అనుమతులకోసం జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అయితే అనుమతులకు సంబంధించిన ప్రాసెస్? పూర్తిచేయాలంటే రూ.5లక్షలు లంచం ఇవ్వాలని జూనియర్ అసిస్టెంట్ శ్రీలత డిమాండ్ చేశారు. దీంతో అడిగినంత ఇచ్చుకోలేక, అవినీతి అధికారుల అరాచకాన్ని సహించలేక వెంకటేష్ గతనెల 24వ తేదీన ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.వెంకటేష్ ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహాన్ని అమలు చేశారు. రూ.5లక్షలు నగదు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు మాట్లాడి వాటిలో లక్ష రూపాయిలు నగదును ఇవాళ శ్రీలత తీసుకుంటుండగా సడెన్?గా ఎంట్రీ ఇచ్చారు. కార్యాలయం సమీపంలో ఈ నగదు లావాదేవీ జరుగుతుండగా అధికారులు ఆమెను రెడ్?హ్యాండెడ్?గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. నగదను స్వాదీనం చేసుకున్న అధికారులు, ఆమె చేతులకు కెమికల్ టెస్ట్ నిర్వహించి లంచం తీసుకున్నట్లుగా ధ్రువీకరించుకున్నారు. శ్రీలతను అదుపులోకి తీసుకున్న అధికారులు, బోరబండలోని ఆమె కార్యాలయంతో, ఆమె నివాసాల్లో కూడా సోదాలు నిర్వహించామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ వెల్లడించారు.

**మారని అధికారుల తీరు**

రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వరుస దాడులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని శాఖల్లో అధికారులు, సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు. డబ్బులిస్తేనే పనవుతుందని, ఫైళ్లు కదులుతాయని మధ్యవర్తులతో చెప్పిస్తున్నారు. అడిగినంత సమర్పించుకుంటేనే పని జరుగుతుందని వసూళ్ల దందా సాగిస్తున్నారు. తాజాగా బోరబండలో లంచం తీసుకుంటూ ఓ అధికారిణి ఏసీబీ అధికారులకు రెడ్ ?హ్యాండెడ్?గా చిక్కారు. రోజుల వ్యవధిలోనే పలువురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటం కలకలం రేపుతోంది.

**వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు**

ఇటీవల కాలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలపై ఏపీబీ వరుస దాడులు నిర్వహిస్తూ లంచావతారుల గుండెల్లో రైళు పరిగెత్తిస్తోంది. ఇటీవలే వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్?, సహా సబ్-రిజిస్ట్రార్ నివాసాల్లో నిర్వహించిన ఏసీబీ తనిఖీల్లో భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆకస్మిక తనిఖీలను నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు లెక్కల్లో చూపని భారీ నగదును స్వాధీనం చేసుకున్నారు. సబ్? రిజిస్ట్రార్, అధికారుల ఇళ్లలో భారీ మొత్తంలో పసిడి, వెండి ఆభరణాలను గుర్తించారు. ఇటీవల సబ్?రిజిస్ట్రార్ కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై గురువారం వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన అధికారులు 20 మంది అనధికార ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు గుర్తించారు.

# అయ్యో 'రొయ్య'

## నిలకడ లేని రొయ్య ధరలు

**టీ మీడియా, మే 4, అమరావతి :**

డాలర్ సేద్యంగా పేరొందిన ఆక్వా రంగానికి వరుసగా సమస్యలు చుట్టుముడుతున్నాయి. తొలుత రొయ్యలకు వైరస్ తాకిడి పెరిగింది. ఆ తర్వాత అమెరికా సుంకాల భయం వెంటాడింది. కానీ ఇప్పుడేమో మరో కొత్త చిక్కు వచ్చి పడింది. ఎందుకంటే రొయ్య సాగు ప్రధానంగా ఎగుమతులపై ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్? నుంచి ఎగుమతుల్లోనూ రెండోస్థానం వీటిదే. అందువల్ల అంతర్జాతీయ మార్కెట్?లో ఎలాంటి ఒడుదొడుకులు ఎదురైనా అన్నదాతల తలరాతలే తలకిందులవుతున్నాయి.తాజాగా పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిస్థితుల ప్రభావం ఆక్వా రైతులపై పడింది. ఫలితంగా ధరలు హెచ్చుతగ్గులకు గురవడం వారిని కలవరపెడుతోంది. ఇంధనం కొరత పేరిట కూడా ధరల్లో వ్యత్యాసాలు చూపిస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు చేతికొచ్చిన రొయ్యలను నిల్వ చేయలేని స్థితి. మరోవైపు తక్కువ ధరకు అమ్ముకుంటే కష్టానికి కనీసం ప్రతిఫలం కూడా రాని పరిస్థితి నెలకొంది.తాజాగా అన్ని కౌంట్లపై కిలోకు పది రూపాయల



చొప్పున తగ్గించేశారు. సుమారు 20 రోజుల కిందట చిన్న కౌంట్లకు రూ.10 పెంచి అన్నదాతలకు ఊరట కల్పించారు. ప్రస్తుతం 100 నుంచి 20 కౌంట్ వరకు పది రూపాయల చొప్పున తగ్గించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు వంద కౌంటఫ్ రూ.270 ఉండగా తాజాగా పది రూపాయలకు తగ్గించడంతో రూ.260కి చేరింది. దీనివల్ల టన్నుకు రూ.30,000ల వరకు అన్నదాతలకు నష్టం వస్తుంది.

గత నెల 23న 30 కౌంట్ రూ.480 ఉండగా ఇప్పుడు రూ.470గా ఉంది. 25 కౌంట్ రూ.540కుగాను రూ.530 పలుకుతుంది. 20 కౌంట్ మాత్రం రూ.600 వద్ద స్థిరంగా ఉంది. ప్రధానంగా అన్నదాతలు 30 కౌంట్ వరకు పంట ఉంచుతారు. దీనికి మరో రూ.40 పెరిగితే తప్ప గిట్టుబాటు కాదని రైతులు పేర్కొంటున్నారు.

యుద్ధ పరిస్థితులకు తోడూ పలు ప్రాంతాల్లో పంటకు సోకుతున్న వైరస్, నిలకడ లేని ధరలు రైతులకు మరిన్ని ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి. వైరస్ కారణంగా ఇప్పటికే పలువురు అన్నదాతలు చెరువులను ఖాళీ చేసి ఎండబెడుతున్నారు. సాగులో ఉన్న చెరువుల్లో ఇటీవల అక్కడక్కడ వేసిన పిల్లల్లో ఎదుగుదల లేక మరికొందరు నష్టపోయారు. కొంత ఎదిగిన తర్వాత వైట్‌స్పాట్, వీహెచ్‌పీ, వైటఫ్ గట్ తదితర వ్యాధులు కొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు వేధిస్తున్నాయి. అదేవిధంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు,పెరుగుతున్న లీజులు, చేయి దాటుతున్న పెట్టుబడులు, ఆకాశాన్ని అంటుతున్న దాణా, మందుల ధరలు ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి.

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సాగు వివరాలు**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రొయ్యలు, చేపలు 2.80 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. దీనిలో 85,000 ఎకరాల్లో రొయ్య పంట సాగులో ఉంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 45,000 ఎకరాల వరకు సాగులో ఉండగా, మిగిలిన సగం తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో సాగులో ఉంది. జిల్లాలో 1,03,003 మంది రొయ్య పంట సాగు చేస్తున్నారుప్రస్తుతం చాలా వరకు చెరువులు ఖాళీగా ఉన్నాయి. దాదాపుగా 25 నుంచి 30 శాతం చెరువుల్లో మాత్రమే పంట సాగులో ఉంది.

# 'రంగసామి' మ్యాజిక్

- పుదుచ్చేరిలో ఎన్‌డీఏదే అధికారం

**టీ మీడియా, మే 4, ఢిల్లీ బ్యూరో :**

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిని ఎన్?డీఏ కైవసం చేసుకుంది. ఎగ్జిట్? పోల్స్? అంచనాలకు తగ్గట్లుగానే ఎన్?డీఏ కూటమిలోని ఆల్‌ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) విజయకేతనం ఎగురవేసింది. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో మ్యాజిక్ ఫిగర్?ను దక్కించుకుంది. వరుసగా రెండోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. ఇక కాంగ్రెస్, డీఎంకే అలయన్స్? రెండో స్థానానికే పరిమితమైంది. రాష్ట్ర హోదా, ప్రభుత్వానికి పూర్తి స్థాయి అధికారాలు లేకపోవడం వంటి ఇబ్బంది పట్టే అంశాలు ఉన్నా, ప్రతికూలతలను ఎదుర్కొని ఎన్?డీఏ మళ్లీ ఎలా విజయం సాధించింది? ఆ కూటమికి కలిసొచ్చిన అంశాలు ఏంటి? కాంగ్రెస్?-డీఎంకే ఎందుకు ఓటమి పాలైందో ఈ కథనంలో తెలుసుకుందాం.



**అండగా కేంద్ర ప్రభుత్వం**

సీఎం రంగసామికి ఉన్నప్రజాదరణ, సంక్షేమ కార్యక్రమాలపై ఆశలు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగిన ఎన్?డీఏకు ఈ అంశాలు బాగా కలిసి వచ్చాయి. ప్రజలు కూడా ఎన్?డీఏ కూటమికే మొగ్గు చూపారు. ముఖ్యంగా కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బీజేపీ కూటమికి ప్లస్? పాయింట్?గా మారాయి. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదాన్ని కూటమి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని నమ్మించగలిగింది. దీనికి తోడు ఎన్డీఏలో ఉన్న ఏఐఎన్ఆర్?సీ, బీజేపీ అన్నాడీఎంకే, ఎల్?జేకే పార్టీలు మధ్య ఎలాంటి విబేధాలు లేకుండా సమన్వయంతో సీట్ల పంపిణీ జరిగింది. కూటమి ఐక్యత ఎన్డీఏ విజయాన్ని మరింత ఈజీ అయ్యింది.

**ఆకట్టుకున్న హామీలు**

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ప్రకటించిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. నీటి ఏటీఎంలు, అటల్ క్యాంటీన్లు, మహిళలకు 2 ఉచిత ఎల్?పీజీ సిలిండర్లు, బాలికలకు ఈ-స్కూటర్లు, స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు వంటి హామీలను ప్రకటించింది. అలాగే ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం పొందని గృహిణులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ. 1000 నుంచి రూ.2,500కు పెంచుతామని తెలిపింది. అలాగే మత్స్యకారుల చిరకాల డిమాండ్?కు అనుగుణంగా చర్యలు తీసుకుని వెనుకబడిన జాబితాలో చేరుస్తామని ప్రకటించడం ఓటర్లను ఆకర్షించాయి.

**విజయంలో రంగసామి కీలకం**

ఎన్?డీఏ విజయానికి కేవలం కూటమి, సంక్షేమ పథకాలే కాదు. సీఎం రంగస్వామి నాయకత్వం కూడా కీలక పాత్ర పోషించింది. రంగసామికి ఉన్న క్లీన్? ఇమే ఎన్డీఏ? గెలుపును మరింత సులభతరం చేసింది. అంతేకాకుండా ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా ఎక్కువే. హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. ఆయన అవివాహితుడు. ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. విద్యార్థులకు ఉదయం పూట రొట్టె, పాలు అందించే పథకం, సీనియర్ల సిటిజన్లకు పింఛన్ పెంపు, రైతులకు పథకాలు, విపత్తు సమయంలో సహాయం అందించడంతో జనంలో పేరొందారు. గ్రామీణ ఓటర్లతో ఆయనకు బలమైన బంధం కూడా ఉంది. 1990లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రంగసామి మంత్రిగా, అత్యధికంగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు ఈ విజయంతో ఐదోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. పలుమార్లు కీలక పదవులు చేపట్టడం, ప్రజల్లో ఉన్న ఇమేజ్? కారణంగా ఎన్?డీఏ సర్కార్? విజయం సాధించింది. ఎన్నికల సమయంలో నిర్వహించిన సర్వేలో కూడా 62-68శాతం మంది ఓటర్లు రంగసామి సీఎంగా ఉండాలని కోరుకోవడం గమనార్హం.

**కాంగ్రెస్-డీఎంకే అలయన్స్ బలహీనత**

ఇక కాంగ్రెస్- డీఎంకే అలయన్స్?కు మరోసారి నిరాశ తప్పలేదు. మరోసారి రెండోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇండియా కూటమిలోని విభేదాలు అలయన్స్?కు ప్రతికూలంగా మారాయి. ఆ ప్రతికూలతలు ఎన్డీఏ అనుకూలంగా మారినట్లు స్పష్టమవుతోంది. ఎన్డీఏ కూటమికి రంగసామి లాంటి బలమైన నేత సారథిగా ఉన్నారు. కానీ ఇండియా కూటమికి ఆ స్థాయిలో నాయకుడు లేకపోవడం అలయన్స్?ను దెబ్బతీసింది. ఇన్నాళ్లు పుదుచ్చేరిలో కాంగ్రెస్?కు పెద్దదిక్కుగా ఉన్న వి.నారాయణస్వామి ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం ఆ పార్టీకి భారీ ఎదురుదెబ్బ అని చెప్పాలి. అలాగే అంతర్గత విభేదాలు కూడా ఓటమికి కారణమయ్యాయి. ఈ ఎన్నికల్లో విజయ్?కు చెందిన టీవీకే పోటీ చేయడం కూడా ఇండియా కూటమికి ప్రతికూలం అంశంగా మారింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును టీవీకే చీల్చడం కాంగ్రెస్ కూటమి ఓటు బ ?యాంకుకు గండిపడినట్లు తెలుస్తోంది. తద్వారా పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి విజయం నల్లేరుమీద నడక అయ్యింది.